www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

సోమవారం 11-05-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 129

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 5


## నోట్ల కట్టలు కనిపిస్తే నిబంధనలు నిద్రపోతాయా !?



- గ్రామ కంఠంపై బడా కన్ను
- అక్రమ సౌధం గ్రామకంఠం హారం
- గ్రామ కంఠం గల్లంతు భారీ మేడ ప్రత్యక్షం
- నిబంధనలు బూడిద నిలబడింది అక్రమ మేడ
- చట్టం కళ్ళు కప్పి చకచకా భవనం పూర్తి
- పేదవాడికి గుడిసె లేదు బడా బాబుకు మేడల
- సామాన్యుడికి సెంటు భూమి లేదు
- సామంతుడికి భారీబవంతుహ

2 లో

- టౌన్ ప్లానింగ్ నిద్రపోతోందా? లేక నటిస్తోందా
- చట్టం చుట్టం అధికారి దోస్తీ
- జిహెచ్ఎంసి లో అక్రమ కట్టడాల జాతర

- వేగవంతమైన పరిపాలన, పారదర్శకతకు నిలువుటద్దం
- అవినీతిపై ఉక్కుపాదం మోపడమే ఆమె చేసిన తప్పా?
- రాజకీయ ముసుగులో అల్లరిపాలు చేయాలనే దురుద్దేశ్యం
- మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టు అధికారుల నిర్లక్ష్యమే రైతులకు ఇబ్బందులు
- అసత్య ప్రచారం చేసే వారిపై చర్యలకు సిద్ధమవుతున్న యంత్రాంగం

# ప్రతిమాసింగ్.. డైనమిక్ కలెక్టర్!

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం



జిల్లా పరిపాలనలో తనదైన ముద్ర వేస్తూ, సామాన్యుడి సమస్యే పరమావధిగా పనిచేస్తున్న మెదక్ జిల్లా కలెక్టరమ్మ ప్రతిమా సింగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో కొందరు స్వార్ధపరుల కుట్రలకు బలవుతున్నారు. పరిపాలనలో వేగం, పారదర్శకత, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ 'ప్రజల కలెక్టరమ్మ'గా పేరు తెచ్చుకున్న ఆమెపై ఇటీవల సాగుతున్న దుష్ప్రచారం జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. జిల్లా పాలనపై గతంలోనే తనకు పట్టుండడంతో ఎక్కడ ఏ సమస్య ఏర్పడినా పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు. ముక్కుసూటిగా వ్యవహరించే కలెక్టర్ వ్యవహారం కొందరికి మింగుడు పడడం లేదనేది నగ్నసత్యం. రాజకీయం ముసుగులో అల్లరిపాలు చేయాలనే దురుద్ధేశ్యంతో రైతుల సమస్యను ముందుపెట్టి కలెక్టర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతకొన్ని రోజులుగా జిల్లాలో నడుస్తున్న వ్యవహారంపై సీఎంవో సైతం ప్రత్యేక అధికారి చేత విచారణ చేయించారు. కేవలం కొన్ని శాఖల మధ్య సమన్వయ లోపం కారణం...ఆ శాఖలకు చెందిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా కలెక్టర్‌ను టార్గెట్‌గా చేయడం సరికాదంటున్నారు. (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 4 లో






## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

5 లో

## రంగంపేటలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఆరుగురు పట్టివేత.. నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం
- జూదం, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవు
- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

5 లో

- సిరి పత్రిక కథనాలతో కదిలిన యంత్రాంగం
- రామాయంపేటలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై అడిషనల్ కలెక్టర్ నగేష్ ఆగ్రహం
- "పలకలు వెంటనే తొలగించాలి.. భూమిని సర్వే చేయాలి" అంటూ అధికారులకు ఆదేశాలు
- అయ్యప్ప స్వామి ఆలయం ఎదుట విలువైన భూమిపై అక్రమ ఆక్రమణ
- పత్రిక కథనాలు చూసిన వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్
- తహసీల్దార్ నిర్లక్ష్యంపై ఆరా తీసిన జిల్లా యంత్రాంగం
- ఎన్‌హెచ్‌44 పక్కన కోట్ల విలువైన ప్రభుత్వ భూమి
- "ఆక్రమణదారులు ఎంతటి వారైనా వదిలేది లేదు"
- డిప్యూటీ తహసీల్దార్, ఆర్‌ఐలకు ప్రత్యక్ష ఆదేశాలు
- సామాజిక బాధ్యతతో సిరి పత్రిక వెలుగులోకి భూకబ్జా వ్యవహారం
- అడిషనల్ కలెక్టర్ స్పందనతో హర్షం

సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్

**సిరి ఎఫెక్ట్**



# ప్రభుత్వ భూమి కబ్జాపై అడిషనల్ కలెక్టర్ సీరియస్

రామాయంపేట, మే 10 (సిరి న్యూస్): రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 1421లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ వ్యవహారం జిల్లాలో సంచలనంగా మారింది. ఈ భూమి అన్యాక్రాంతం అవుతున్న తీరుపై 'సిరి పత్రిక' వరుస కథనాలు ప్రచురించడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రభుత్వ భూమిని ఒక విద్యాసంస్థల నిర్వాహకుడు దర్జాగా ఆక్రమించుకుని, చుట్టూ పలకలు పాతి తన ఆధీనంలోకి తీసుకుంటున్న విషయాన్ని 'సిరి పత్రిక' వెలుగులోకి తీసుకు రావడంతో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ స్వయంగా స్పందించారు.

వివరాలు 3 లో

# బొంతపల్లి పాఠశాలలో 11 నుంచి సమ్మర్ క్యాంప్

- విజ్ఞానంతో విద్యార్థుల్లో నైపుణ్యాల వికాసం
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ప్రధానోపాధ్యాయులు ఎస్. భాస్కర్ రావు

**గుమ్మడిదల, మే 10 (సిరి న్యూస్):** వేసవి సెలవులను విద్యార్థులకు సృజనాత్మకంగా, విజ్ఞానపరంగా ఉపయోగపడేలా మార్చేందుకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు బొంతపల్లి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. భాస్కర్ రావు తెలిపారు. ఈ మేరకు బొంతపల్లి పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల అనుమతి పత్రంతో హాజరు కావాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వలంటీర్ల పర్యవేక్షణలో కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్. భాస్కర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే సమ్మర్ క్యాంప్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచన, జట్టు భావన పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. వేసవి సెలవులు విద్యార్థుల జీవితంలో విలువైన సమయమని, ఆ




సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ఆటలు, పాటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణ, పఠనాభిరుచి పెంపు వంటి అంశాలతో శిబిరాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టెలివిజన్‌లకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న నేపథ్యంలో వారిని చురుకుదనంతో కూడిన సానుకూల కార్యకలాపాల వైపు మళ్లించడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సమ్మర్ క్యాంప్ ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెరగడంతో పాటు స్నేహభావం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలు అలవడతాయని తెలిపారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా చిత్రలేఖనం, కథా వేదికలు, క్విజ్ పోటీలు, క్రీడా వినోద కార్యక్రమాలు, సృజనాత్మక రచన, భాషా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి ఆనందంగా నేర్చుకునే వాతావరణాన్ని కల్పించేందుకు ఉపాధ్యాయులు, వలంటీర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ శిబిరానికి పంపించి వారి ప్రతిభను వెలికితీయాలని ప్రధానోపాధ్యాయులు ఎస్. భాస్కర్ రావు కోరారు.

# నోట్ల కట్టలు కనిపిస్తే నిబంధనలు నిద్రపోతాయా !?

- గ్రామ కంఠంపై బడా కన్ను
- అక్రమ సౌధం గ్రామకంఠం హారం
- గ్రామ కంఠం గల్లంతు భారీ మేడ ప్రత్యక్షం
- నిబంధనలు బూడిద నిలబడింది అక్రమ మేడ
- చట్టం కళ్ళు కప్పి చకచకా భవనం పూర్తి
- పేదవాడికి గుడిసె లేదు బడా బాబుకు మేడల
- సామాన్యుడికి సెంటు భూమి లేదు
- సామంతుడికి భారీబవంతుహ
- టౌన్ ప్లానింగ్ నిద్రపోతోందా? లేక నటిస్తోందా
- చట్టం చుట్టం అధికారి దోస్తీ
- జిహెచ్ఎంసి లో అక్రమ కట్టడాల జాతర



**అమీన్ పూర్ మే 10 సిరి న్యూస్** అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బీరంగూడ పరిధి, గ్రామ కంఠంలో ఐదంతస్తుల అక్రమ సౌధం, అనుమతులు లేకుండా,సెట్ బ్యాక్స్ , రోడ్డు లేకుండా నిర్మాణం చేపడుతున్నారు. గతంలో అధికారులు కూల్చివేతలు, తుతూ మంత్రంగా చేపట్టి, మళ్లీ గాలికి వదిలేసారు. బల్దియా నిబంధనలకు పాత్ర అప్రోచ్ రోడ్డు లేకున్నా ఐదాంతస్తుల మేడ ఎలా నిర్మాణం జరుగుతుందని ముక్కున వేలేసుకుంటున్న బీరంగూడ గ్రామ ప్రజలు, ఇటీవల గ్రామ కంఠంలో నివసిస్తున్నటువంటి గ్రామస్తుల ఫిర్యాదుల మేరకు అధికారులు నామమాత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకున్నారు. కనీసం అడుగు స్థలం కూడా వదలకుండా సెట్ బ్యాక్స్ ,చుట్టుపక్కల వారి ప్రైవసీని దెబ్బతీస్తూ ఐదు అంతస్తుల భారీ భవనాన్ని నిర్మించడం చట్ట విరుద్ధం అని తెలిసి కూడా నిర్మాణం చకచకా చేపడుతున్నారు. రోడ్డు లేకున్నా అనుమతులేలా : అగ్ని మాపక వాహనాలు కూడా వెళ్లడానికి వీళ్లేని సందుల్లో అప్రోచ్ రోడ్డు లేకుండా ఐదంతస్తుల భవనానికి అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ నిద్ర: ఇంత పెద్ద భవంతి కడుతున్న సెక్షన్ ఆఫీసర్ ఏసీబీ స్థాయి అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారో ఎండగట్టండి ముడుపుల కోసమే ఈ మౌనమా అని గ్రామస్తులు నిలదీస్తున్నారు. నిర్మాణ వేగం: అధికారులు రాకముందే పని పూర్తి చేయాలని ఆరాటంతో నిబంధనలు గాలికి వదిలేసి రాత్రికి రాత్రి స్లాబులు వేస్తు నిర్మాణ పనులు చక చకా చేపడుతున్నారు. సామాన్యుడు తన సొంత పట్టా భూమిలో చిన్న ఇల్లు కట్టుకుంటే జరిమానులు వేసే అధికారులు, భారీ అక్రమ కట్టడాల వద్దకు వెళ్లడానికి ఎందుకు వెనకాడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటి వసతి

### మున్సిపల్ చైర్మెన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల, మే 10( సిరి న్యూస్) :** ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీలో పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో వార్డు కౌన్సిలర్ పొన్నాల ప్రమీల ఆధ్వర్యంలో నూతన బోరుబావి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రతి వార్డులో తాగునీటి అవసరాలను గుర్తించి ప్రత్యేక బోరుబావులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి, వార్డు కౌన్సిలర్లు మాధవి, రమేష్, చక్రపాణి, కుమార్ గౌడ్, సంజీవరెడ్డి, కిషన్, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, నాయకులు వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, శేఖర్ రెడ్డి, వార్డు యువకులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# క్రైస్తవ యువజన బృందానికి కాట సుధా మద్దతు

- సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని యువత హామీ
- అడగా ఉంటామని భరోసా ఇచ్చిన కాట సుధా

రామచంద్రపురం, మే 10 (సిరి న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గ నూతన క్రైస్తవ యువజన బృందం సభ్యులు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. క్రైస్తవ సమాజ అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించేందుకు ఈ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున తమకు మద్దతు, ఆశీస్సులు అందించాలని కోరారు. దీనిపై స్పందించిన కాట సుధా.. యువజన బృందం చేపట్టే కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. "మా మద్దతు ఖచ్చితంగా మీకు ఉంటుంది" అంటూ వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన బృందం అధ్యక్షుడు నిస్సీ డేనియల్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి హారతి, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి కుమార్‌తో పాటు కాలెబ్ జయ, రాకేష్, విల్సన్, శామ్యూల్, సోలమన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమి కబ్జాపై అడిషనల్ కలెక్టర్ సీరియస్

- సిరి పత్రిక కథనాలతో కదిలిన యంత్రాంగం
- రామాయంపేటలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై అడిషనల్ కలెక్టర్ నగేష్ ఆగ్రహం
- "పలకలు వెంటనే తొలగించాలి.. భూమిని సర్వే చేయాలి" అంటూ అధికారులకు ఆదేశాలు
- అయ్యప్ప స్వామి ఆలయం ఎదుట విలువైన భూమిపై అక్రమ ఆక్రమణ
- పత్రిక కథనాలు చూసిన వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్
- తహసీల్దార్ నిర్లక్ష్యంపై ఆరా తీసిన జిల్లా యంత్రాంగం
- ఎన్‌హెచ్‌44 పక్కన కోట్ల విలువైన ప్రభుత్వ భూమి
- "ఆక్రమణదారులు ఎంతటి వారైనా వదిలేది లేదు"
- డిప్యూటీ తహసీల్దార్, ఆర్‌ఐలకు ప్రత్యక్ష ఆదేశాలు
- సామాజిక బాధ్యతతో సిరి పత్రిక వెలుగు లోకి తెచ్చిన భూకబ్జా వ్యవహారం
- అడిషనల్ కలెక్టర్ స్పందనతో ప్రజల్లో హర్షం






**రామాయంపేట, మే 10 (సిరి న్యూస్):** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 1421లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ వ్యవహారం జిల్లాలో సంచలనంగా మారింది. ఈ భూమి అన్యాక్రాంతం అవుతున్న తీరుపై 'సిరి పత్రిక' వరుస కథనాలు ప్రచురించడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రభుత్వ భూమిని ఒక విద్యాసంస్థల నిర్వాహకుడు దర్జాగా ఆక్రమించుకుని, చుట్టూ పలకలు పాతి తన ఆధీనంలోకి తీసుకుంటున్న విషయాన్ని 'సిరి పత్రిక' వెలుగులోకి తీసుకురావడంతో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ స్వయంగా స్పందించారు.

### "సిరి పత్రిక కథనాలు నేను చూశాను"

సిరి పత్రిక ప్రతినిధి ఈ వ్యవహారాన్ని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా... "పత్రికలో వచ్చిన కథనాలు నేను గమనించాను" అంటూ జేసీ స్పందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయ్యప్ప స్వామి ఆలయం ఎదుట ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి పలకలు పాతి సరిహద్దులు ఏర్పాటు చేసుకున్నారని తెలుసుకున్న వెంటనే ఆయన స్థానిక రెవెన్యూ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

### "పలకలు వెంటనే తొలగించండి"

ఆక్రమిత ప్రాంతంలో ఏర్పాటు చేసిన పలకలను వెంటనే తొలగించాలని జేసీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ భూమిపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు, హద్దుల ఏర్పాటు సహించబోమని హెచ్చరించినట్లు తెలిసింది. భూమి పరిస్థితిపై పూర్తి నివేదిక సమర్పించాలని కూడా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

### తహసీలార్ నిర్లక్ష్యంపై జేసీ ఆగ్రహం

ఈ భూకబ్జాపై పత్రికల్లో కథనాలు వెలువడి నెల రోజులు దాటుతున్నా ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో ఎందుకు చర్యలు తీసుకోలేదని స్థానిక తహసీల్దార్‌పై జేసీ ఆరా తీశారు. ప్రభుత్వ భూమి రక్షణలో నిర్లక్ష్యం ఎందుకు జరిగిందని ప్రశ్నించినట్లు సమాచారం. రెవెన్యూ శాఖ కాలయాపనపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

### ఎన్‌హెచ్-44 పక్కనే కోట్ల విలువైన భూమి

జాతీయ రహదారి ఎన్‌హెచ్-44కు ఆనుకుని ఉన్న ఈ సర్వే నంబర్‌లో వందల కోట్ల విలువైన భూమి ఉందని స్థానికులు చెబుతున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా అవసరాల కోసం ఈ భూమి కీలకంగా ఉపయోగపడే అవకాశముందని సిరి పత్రిక ప్రతినిధి జేసీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జేసీ... ప్రభుత్వ భూమి పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసినట్లు సమాచారం.

### "ఆక్రమణదారులు ఎంతటి వారైనా వదిలేది లేదు"

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారు ఎంతటి ప్రభావశీలులైనా చట్టపరమైన చర్యలు తప్పవని జేసీ హెచ్చరించారు. వెంటనే భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేయించి అసలు హద్దులు గుర్తించాలని ఆదేశించారు. ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకునే దిశగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

### డిప్యూటీ తహసీల్దార్, ఆర్‌ఐలకు స్పష్టమైన ఆదేశాలు

అక్కడే ఉన్న డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ గౌస్‌లకు జేసీ ప్రత్యక్షంగా సూచనలు చేసినట్లు తెలిసింది. వెంటనే స్థలాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలని, ఆక్రమణలపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### ప్రజల్లో హర్షం

ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం 'సిరి పత్రిక' సామాజిక బాధ్యతతో ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకురావడం, దానిపై జిల్లా ఉన్నతాధికారి స్పందించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

### భూకబ్జాలపై జిల్లాలో చర్చ

ఈ వ్యవహారం ప్రస్తుతం రామాయంపేటలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రభావశీలులు ప్రభుత్వ భూములపై కన్నేస్తున్నారన్న ఆరోపణల మధ్య... జేసీ జోక్యం చేసుకోవడం జిల్లాలో చర్చనీయాంశమైంది. ఇకపై రెవెన్యూ యంత్రాంగం ఎంత వేగంగా చర్యలు తీసుకుంటుందన్నదే ఆసక్తికరంగా మారింది.

# క్రీడలతో విద్యార్థులు శారీరక మానసిక వికాసం సాధించాలి

### నల్లవల్లిలో విద్యార్థులకు అండగా సదుపల్లి శివకుమార్ గౌడ్

### విద్యార్థుల అభ్యర్థనకు వెంటనే స్పందించి వాలీబాల్ సామగ్రి అందజేత

గుమ్మడిదల, మే 10 (సిరి న్యూస్): గ్రామీణ విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ముందుకు వచ్చే ప్రతి ఒక్కరూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభిమాని సదుపల్లి శివకుమార్ గౌడ్ విద్యార్థుల అభ్యర్థనకు స్పందిస్తూ వాలీబాల్‌తో పాటు నెట్‌ను అందజేసి విద్యార్థులకు అండగా నిలిచారు. వేసవి సెలవుల సందర్భంగా గ్రామంలోని యువకులు, విద్యార్థులు సాయంత్రం వేళల్లో క్రీడలు ఆడేందుకు వాలీబాల్ సామగ్రి అవసరమని సదుపల్లి శివకుమార్ గౌడ్‌ను కోరిన వెంటనే యువత అభ్యర్థనను సానుకూలంగా స్వీకరించిన ఆయన కేవలం ఒక్కరోజు వ్యవధిలోనే వాలీబాల్ మరియు నెట్‌ను ఏర్పాటు చేసి అందజేశారు. దీంతో గ్రామ యువత ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు ఆసక్తి చూపించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుతం యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, ఇతర వ్యసనాల వైపు మళ్లకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చన్నారు. గ్రామాల్లో క్రీడా వాతావరణం పెంపొందితే యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు, యువకులు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ యువత మంచి దారిలో ముందుకు సాగేందుకు అవసరమైన సహకారం అందించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.



# ప్రతిమాసింగ్.. డైనమిక్ కలెక్టర్!

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం



సీఎం మెచ్చిన మెదక్ కలెక్టర్‌పై ఆరోపణలా ?

- వేగవంతమైన పరిపాలన, పారదర్శకతకు నిలువుటద్దం
- అవినీతిపై ఉక్కుపాదం మోపడమే ఆమె చేసిన తప్పా?
- రాజకీయ ముసుగులో అల్లరిపాలు చేయాలనే దురుద్దేశ్యం
- మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టు అధికారుల నిర్లక్ష్యమే రైతులకు ఇబ్బందులు
- అసత్య ప్రచారం చేసే వారిపై చర్యలకు సిద్ధమవుతున్న యంత్రాంగం

**(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్): జిల్లా పరిపాలనలో తనదైన ముద్ర వేస్తూ, సామాన్యుడి సమస్యే పరమావధిగా పనిచేస్తున్న మెదక్ జిల్లా కలెక్టరమ్మ ప్రతిమా సింగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో కొందరు స్వార్థపరుల కుట్రలకు బలవుతున్నారు. పరిపాలనలో వేగం, పారదర్శకత, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ 'ప్రజల కలెక్టరమ్మ'గా పేరు తెచ్చుకున్న ఆమెపై ఇటీవల సాగుతున్న దుష్ప్రచారం జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. జిల్లా పాలనపై గతంలోనే తనకు పట్టుండడంతో ఎక్కడ ఏ సమస్య ఏర్పడినా పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు. ముక్కుసూటిగా వ్యవహరించే కలెక్టర్ వ్యవహారం కొందరికి మింగుడు పడడం లేదనేది నగ్నసత్యం. రాజకీయం ముసుగులో అల్లరిపాలు చేయాలనే దురుద్దేశ్యంతో రైతుల సమస్యను ముందుపెట్టి కలెక్టర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతకొన్ని రోజులుగా జిల్లాలో నడుస్తున్న వ్యవహారంపై సీఎంవో సైతం ప్రత్యేక అధికారి చేత విచారణ చేయించారు. కేవలం కొన్ని శాఖల మధ్య సమన్వయ లోపం కారణం...ఆ శాఖలకు చెందిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా కలెక్టర్‌ను టార్గెట్‌గా చేయడం సరికాదంటున్నారు.**

కలెక్టర్ ప్రతిమా సింగ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జిల్లా యంత్రాంగంలో చురుకుదనం పెరిగింది. సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు, పింఛన్లు మరియు ధరణి సంబంధిత ఫైళ్లను ఆమె ప్రత్యేక దృష్టితో క్లియర్ చేస్తున్నారు. ప్రతి ఫైల్‌ను స్వయంగా పరిశీలిస్తూ, అధికారులపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా సాధారణ ప్రజలకు తక్కువ సమయంలో న్యాయం జరుగుతోందని స్థానికులు కొనియాడుతున్నారు. కేవలం ఏసీ గదులకే పరిమితం కాకుండా.. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజావాణిలో జనం గోడు వినడం, అనంతరం అర్ధరాత్రి వరకు ఆఫీసు పనుల్లో నిమగ్నమవ్వడం ఆమె దినచర్యగా మారింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు సుడిగాలి పర్యటనలు చేస్తూ సీఎం మెప్పు పొందిన మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్నారు. గత 2018లో ఐఏఎస్ పూర్తి చేసుకొని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లి తిరిగి 2026 లో మెదక్ జిల్లా కలెక్టర్ గా వచ్చారు . గతంలో ఇక్కడ పని చేసిన అనుభవం, జిల్లాపై పూర్తి పట్టు ఉండడంతో కలెక్టర్ గా తనకు ఈ ప్రాంతం సూపరిచితమే. దీంతో జిల్లాలో ప్రజల సమస్యలు, గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై సునాయసంగా పరిష్కారం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో అదనపు కలెక్టర్ గా పని చేసినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె పనితీరు తెలుసు కాబట్టే ప్రతిమా సింగ్ ను మెదక్ జిల్లాకు కలెక్టర్‌గా పంపించారు. వచ్చిన కొద్ది కాలంలోనే కలెక్టరేట్ లో ఉన్న పెండింగ్ ఫైల్స్ పరిష్కారం చేయడం, ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో ఆమె పూర్తిగా సక్సెస్ అయ్యారు. గత కలెక్టర్ కంటే ప్రస్తుత కలెక్టర్ పనితీరు వంద శాతం మేలని జిల్లా ప్రజలు చెబుతున్నారు. అయితే జిల్లాలో కొంత మంది మిల్లర్ల నిర్లక్ష్యం, రవాణాలో దళారీ వ్యవస్థ రైతులకు ఇబ్బందులు తెస్తున్నాయి. అన్నదాతలకు ఇబ్బందులు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు.

### దుష్ప్రచారం వెనుక ఉన్న మర్మమేమిటి?

సాధారణ ప్రజల మనసు గెలుచుకున్న అధికారిణిపై అకస్మాత్తుగా సోషల్ మీడియాలో దాడి పెరగడం వెనుక లోతైన కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అవినీతిపై రాజీ పడకపోవడం, ఫైళ్ల క్లియరెన్స్‌లో కఠినంగా వ్యవహరించడం వల్ల ప్రయోజనం కోల్పోయిన కొందరు కావాలనే ఆమె ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. పనితీరును విమర్శించే ధైర్యం లేక, ఆమె వ్యక్తిగత జీవితాన్ని టార్గెట్ చేస్తూ వ్యంగ్య పోస్టులు పెట్టడం సమాజానికి చేటు తెచ్చే పరిణామమని మేధావులు హెచ్చరిస్తున్నారు.

### చట్టపరమైన చర్యలకు సన్నాహాలు..

సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ అసత్య ప్రచారంపై జిల్లా అధికారులు, పోలీసులు అప్రమత్తమయ్యారు. వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న వారిని గుర్తించి, ఐటీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకునే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. విమర్శలు ఎప్పుడూ విధానాలపై ఉండాలి కానీ, వ్యక్తిగత జీవితంపై కాదని ప్రజా ప్రతినిధులు సైతం స్పష్టం చేస్తున్నారు. ఈ గందరగోళం మధ్య కూడా ప్రతిమా సింగ్ తన విధులను కొనసాగిస్తూ ప్రజల పక్షాన నిలబడుతుండటం గమనార్హం.



### కొందరు అధికారుల తీరుతో అప్రతిష్ట...

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడుతున్నారనే విషయంలో సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యం, సమన్వయ లోపమే కారణమని తెలుస్తోంది. ఈ విషయంలో కలెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. అయితే ధాన్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు తగినన్ని లారీలను పంపించకుండా ట్రాన్స్‌పోర్టు అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ధాన్యం సేకరణ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ఎక్కువ లారీలను కేటాయించాల్సి ఉండగా పట్టించుకోవ డం లేదు. అలాగే ఐకేపీ, ట్రాన్స్‌పోర్టు, మిల్లర్లు కుమ్మక్కై రైతుల ధాన్యంలో తరుగు పేర మోసం చేస్తున్నారని, అందుకే ధాన్యం సేకరణలో ఆలస్యమవుతోందనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత శాఖల అధికారుల తప్పిదాలను ఎత్తిచూపకుండా ఇదంతా కేవలం కలెక్టర్ నిర్లక్ష్యమని నిందించడం ఎంతవరకు సమంజసమని ప్రజలు విమర్శిస్తున్నారు.

